జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

మంగళవారం | 21-07-2026 | శ్రీకాకుళం | సంపుటి: 3 సంచిక: 734 పేజీలు: 4 వెల : రూ.7

# ఆసుపత్రి ఆవరణలో వాలీబాల్ ఆడితే.. తప్పేంటి?




- వైద్యులపై విధించిన 'సెన్సార్' శిక్ష రద్దు చేసిన ప్రభుత్వం
- శ్రీకాకుళం జిల్లా హరిపురం సీహెచ్‌సీ ఘటనలో ఉత్తర్వులు జారీ

శ్రీకాకుళం, జులై 20 (వార్త): ఆస్పత్రి ఆవరణలో కాసేపు వాలీబాల్ ఆడారనే నెపంతో ఇద్దరు ప్రభుత్వ సివిల్ అసిస్టెంట్ సర్జన్లపై విధించిన శాఖాపరమైన 'సెన్సార్' శిక్షను ఎత్తివేస్తూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సోమవారం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీకాకుళం జిల్లా మందస మండలం హరిపురం సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న డాక్టర్ పి.జ్ఞానేశ్వరి, డాక్టర్ టి.షణ్ముఖరాజులకు ఈ వ్యవహారంలో పెద్ద ఊరట లభించింది.

## అసలేం జరిగిందంటే..?

2024 ఏప్రిల్ 10న హరిపురం ఆస్పత్రి ఆవరణలోని విశ్రాంతి గది సమీపంలో కొందరు వాలీబాల్ ఆడుతుండగా, విధుల్లో ఉన్న ఈ ఇద్దరు వైద్యులు కూడా కాసేపు సరదాగా ఆ బంతిని అటు ఇటు పాస్ చేశారు. అయితే, ఆస్పత్రి ఆవరణలో వాలీబాల్ ఆడారంటూ వచ్చిన ఫిర్యాదు ఆధారంగా ద్వితీయ శ్రేణి ఆరోగ్య సంచాలకులు విచారణ జరిపి, ఈ ఏడాది ఫిబ్రవరి 13న సదరు వైద్యులకు 'సెన్సార్' (మందలింపు) విధిస్తూ మైనర్ పెనాల్టీ విధించారు.

## అప్పీల్‌తో వీడిన చిక్కు..

ఈ శిక్షా విధింపుపై బాధితులిద్దరూ మార్చి నెలలో ప్రభుత్వానికి అప్పీల్ చేసుకున్నారు. నాటి ఘటనపై డాక్టర్ జ్ఞానేశ్వరి వివరణ ఇస్తూ.. ఆ రోజు తేనెటీగలు కుట్టిన తీవ్రమైన కేసును తానే దగ్గరుండి చూసి, రోగి కోలుకునేలా చికిత్స అందించానని, సాయంత్రం వేళ సరదాగా కాసేపు మాత్రమే బంతిని పాస్ చేశానని పేర్కొన్నారు. మరో వైద్యుడు షణ్ముఖరాజు స్పందిస్తూ.. ఆ రోజు సాయంత్రం 4:32 గంటలకే ఎఫ్ఆర్ఎస్‌లో ఎగ్జిట్ బయోమెట్రిక్ వేసి తన విధులను ముగించుకున్నానని, ఆ తర్వాతే ఆవరణలో కాసేపు బంతిని సరదాగా అటు ఇటు నెట్టానని, విధులను ఎక్కడా నిర్లక్ష్యం చేయలేదని వివరించారు.

## విధుల్లో నిర్లక్ష్యం లేదు..

ప్రభుత్వం వైద్యుల అప్పీల్ పిటిషన్లను, డీఎస్‌హెచ్ సమర్పించిన నివేదికను ప్రభుత్వం కూలంకషంగా పరిశీలించింది. బాధితులు ఇద్దరూ తమ విధులను సక్రమంగానే నిర్వహించారని, ఎక్కడా విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించలేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు డాక్టర్ పి.జ్ఞానేశ్వరి, డాక్టర్ టి.షణ్ముఖరాజులపై గతంలో విధించిన 'సెన్సార్' మైనర్ శిక్షను పూర్తిగా రద్దు చేస్తూ (సెట్-అసైడ్) వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి జి.వీరపాండియన్ జీవో నెం. 654, 655ల ద్వారా ఉత్తర్వులు జారీ చేశారు.




# రాష్ట్ర యువతకు.. 20 లక్షల.. ఉద్యోగాలే లక్ష్యం

- విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే.. కూటమి ప్రభుత్వ ధ్యేయం
- అవార్డులు సాధించిన వారిలో 66 శాతం మంది బాలికలే
- జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్
- పది, ఇంటర్ ప్రతిభావంతులకు 'షైనింగ్ స్టార్స్' పురస్కారాలు




శ్రీకాకుళం, జులై 20 (వార్త): రాష్ట్ర యువతకు 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకుసాగుతుం దని, నేటి విజేతలు.. రేపటి దేశ భవిష్యత్తు!" అని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసి, విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని జిల్లా ఇన్చార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. సోమవారం శ్రీకాకుళం నగరంలోని ఆనందమయి కన్వెన్షన్ హాల్‌లో పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష, ఇంటర్మీడియట్ విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో పదో తరగతి, ఇంటర్మీడి యట్ ఫలితాలలో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థుల కోసం 'ఫెలిసిటేటింగ్ షైనింగ్ స్టార్స్-2026' పురస్కారాల ప్రదానోత్సవ వేడుక ఘనంగా జరిగింది. శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ సభాధ్యక్షత వహించిన ఈ వేడుకలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిభావంతులైన విద్యార్థులకు మంత్రి చేతుల మీదుగా చెక్కులు, మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేశారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది జిల్లా విద్యార్థుల ఉత్తీర్ణత శాతంలో గణనీయమైన మార్పు వచ్చిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. గతంలో 82.41 శాతంగా ఉన్న జిల్లా ఉత్తీర్ణత, ఈ ఏడాది ఏకంగా 90.60 శాతానికి పెరిగిందన్నారు. విద్యా ఫలితాల్లో గతంలో రాష్ట్రంలో 14వ స్థానంలో ఉన్న శ్రీకాకుళం జిల్లా, నేడు 5వ స్థానానికి చేరుకోవడం మన విద్యార్థులు, ఉపాధ్యాయుల కృషికి నిదర్శనమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఉత్తీర్ణత గతంలోని 78.29 శాతం నుండి 88.07 శాతానికి అంటే దాదాపు 10 శాతం పెరిగిందన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల నుండి 'షైనింగ్ స్టార్స్'




పురస్కారాలు సాధించిన విద్యార్థుల సంఖ్య 88 నుండి 106కి పెరిగిందని, ఈసారి అవార్డులు సాధించిన వారిలో 66 శాతం మంది బాలికలే ఉండటం విశేషమని మంత్రి కొనియాడారు. రాష్ట్ర యువతకు చదువుతో పాటు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు కల్పించేలా అనేక పరిశ్రమలను రాష్టానికి తీసుకువస్తున్నామని మంత్రి వివరించారు. దేశంలో వస్తున్న మొత్తం పారిశ్రామిక పెట్టుబడుల్లో 25 శాతం పెట్టుబడులు ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే వస్తున్నాయన్నారు. యువతకు రాబోయే రోజుల్లో 20 లక్షల ఉద్యోగాలను అందించాలనే లక్ష్యంతో సుమారు ఆరుగురు మంత్రులతో కూడిన ప్రత్యేక 'గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్' కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. మన యువతకు అంతర్జాతీయంగా మరిన్ని అవకాశాలు కల్పించేలా రష్యా వంటి దేశాలకు వెళ్లేందుకు ప్రత్యేక శిక్షణ, మద్దతు అందిస్తామన్నారు. ఆగస్టు 15వ తేదీన గౌరవ ప్రధానమంత్రి చేతుల మీదుగా రాష్ట్రంలో రాబోయే ప్రాజెక్టులకు సంబంధించి కీలక పరిణామాలు జరగనున్నాయని మంత్రి వెల్లడించారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ.. జిల్లాలో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు, విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఉపాధ్యాయులు, అధికారులు నిరంతరం కృషి చేయాలన్నారు. మన ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న మంచి విషయాలను, సాధిస్తున్న అద్భుత విజయాలను జూనియర్ విద్యార్థులకు కూడా వివరించి వారిలో స్ఫూర్తి నింపాల్సిన బాధ్యత సీనియర్ విద్యార్థులపై ఉందన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును మరింత మెరుగ్గా తీర్చిదిద్దేందుకు వారి విద్యా ప్రగతిని తల్లిదండ్రులకు వివరించేందుకు ఈ నెల జూలై 24న ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించబోయే 'మెగా పేరెంట్-టీచర్ మీటింగ్' ను జిల్లావ్యాప్తంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదిగేలా పాఠశాలల్లో క్రమశిక్షణను నేర్పుతున్నామని సభాధ్యక్షత వహించిన శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్. ఈశ్వరరావు మాట్లాడుతూ ప్రధాని మోడీ సారథ్యంలో 'వికసిత్ భారత్ 2047' సాధించడమే నేటి విద్యార్థుల లక్ష్యం కావాలన్నారు. 'స్వర్ణాంధ్ర 2047' సాధనే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలపగా, విద్యార్థులు ఉన్నతమైన కలలు కనాలని, వాటిని సాధించే వరకు నిరంతరం కష్టపడాలని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సూచించారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల ప్రత్యేక బోధన, అధికారుల నిరంతర పర్యవేక్షణ వల్లే తాము ఈ అద్భుత ఫలితాలు సాధించగలిగామని సత్కారం పొందిన విద్యార్థులు సింహాద్రి హాసిని, శృతి, గోవిందరాజు, యామినిలు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవిబాబు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ విఠల్ రావు, డీసీఎంఎస్ చైర్మన్ చౌదరి అవినాష్, మొదలవలస రమేష్, పీఎంజే బాబు, అధికారులు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# అమరావతి ఛాంపియన్‌షిప్-2026కు శ్రీకారం

**- యువ క్రీడాకారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి -ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబూరావు**



**పలాస, జులై 20 (వార్త):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మ కంగా నిర్వహిస్తున్న అమరావతి ఛాంపియన్‌షిప్-2026 నియోజకవర్గ స్థాయి క్రీడా ఎంపికలను సోమవారం పలాసలో ఏపీటీపీసీ చైర్మన్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వజ్జ బాబూరావు ప్రారంభించారు. పలాస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరిగిన కార్యక్ర మంలో క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలకు శ్రీకా రం చుట్టారు. అండర్-17, అండర్-23 విభాగాల్లో నిర్వ హించిన ఈ ఎంపికల్లో పలాస, వజ్రపుకొత్తూరు, మందస మండలాలతో పాటు పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధికి చెందిన వందలాది మంది బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. వాలీబాల్, కబడ్డీ, బాక్సింగ్, హాకీ, అథ్లెటిక్స్, ఖోఖో, యోగా, బాస్కెట్‌బాల్, వెయిట్‌లిఫ్టింగ్, చదరంగం, బ్యాడ్మింటన్ తదితర క్రీడాంశాల్లో ఎంపికలు నిర్వహించారు. ఈ సందర్భంగా వజ్జ బాబూరావు



మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమరావతి ఛాంపియన్‌షిప్‌ను నిర్వహిస్తోందని తెలిపారు. యువ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించి పలాస నియోజక వర్గానికి, శ్రీకాకుళం జిల్లాకు కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ ఎంపికల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికవుతారని, అక్కడ కూడా అత్యుత్తమ ప్రదర్శన చేసి రాష్ట్ర స్థాయికి అర్హత సాధించాలని సూచించారు. క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం, మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మల్లా శ్రీనివాసరావు, కొరికాన శంకరరావు, పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తారక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్, వ్యాయామ ఉపాధ్యా యులు పి.తవిటయ్య, క్రీడా శిక్షకులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## 'శక్తి' యాప్ ఉంటే పోలీసుల రక్షణ ఉన్నట్లే

**-విద్యార్థులకు అవగాహన కల్పించిన శక్తి టీం**

**- హెల్మెట్ వినియోగంపై ప్రత్యేక సూచనలు**



**జలుమూరు, జులై 20 (వార్త):** స్మార్ట్‌ఫోన్‌లో 'శక్తి' యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని వినియోగించడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం త్వరగా పొందే అవకాశం ఉంటుందని టెక్కలి డివిజన్-4 శక్తి టీం హెడ్ కానిస్టేబుల్ ఎం.గిరిధర్ తెలిపారు. సోమవారం జలుమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. మహిళలు, విద్యార్థులు, ప్రజల భద్రత దృష్ట్యా రూపొందించిన 'శక్తి' యాప్ వినియోగం వల్ల అత్యవసర పరిస్థితుల్లో పోలీసులకు వెంటనే సమాచారం చేరుతుందని వివరించారు. అలాగే పోలీస్ హెల్ప్‌లైన్ నంబర్ల వినియోగం, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని విద్యార్థులకు వివరించారు. ఎలాంటి సమస్య ఎదురైనా భయపడకుండా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. రోడ్డు భద్రతపై కూడా ఆయన అవగాహన కల్పిస్తూ, జాతీయ రహదారులు, గ్రామీణ రహదారులపై ద్విచక్ర వాహనాల్లో ప్రయాణించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. కార్యక్ర మంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని శక్తి యాప్ వినియోగం, వ్యక్తి గత భద్రత, రోడ్డు భద్రతకు సంబంధించిన పలు అంశాలపై అవగాహన పొందారు.

## పాఠశాలలకు హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు



**నరసన్నపేట, జులై 20 (వార్త):** ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రభుత్వ పాఠశాలల హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు మండలానికి చేరుకున్నట్లు మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) ఉప్పాడ శాంతారావు తెలిపారు. సోమవారం అందిన కార్డులను ఎమ్మార్సీ (మండల వనరుల కేంద్రం) భవనంలో భద్రపరిచినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డుల్లో విద్యార్థుల విద్యా పురోగతితో పాటు వారి వ్యక్తిగత వివరాలు, తల్లిదండ్రుల వివరాలు, ఇతర సమగ్ర సమాచారం నమోదు చేసే విధంగా రూపొందించారని తెలిపారు. విద్యార్థుల విద్యా ప్రగతిని సమగ్రంగా అంచనా వేయడంలో ఈ కార్డులు కీలకంగా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. మండల పరిధిలో ఐదు వేలకుపైగా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారని, ఆయా పాఠశాలలకు త్వరలోనే ఈ కార్డులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం విద్యార్థుల వివరాలను నమోదు చేసి తల్లిదండ్రులకు అందజేయాలని సూచించారు. నూతన విద్యా విధానానికి అనుగుణంగా విద్యార్థుల విద్యా, వ్యక్తిత్వ వికాసాన్ని సమగ్రంగా ప్రతిబింబించేలా హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను రూపొందించినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు.

## జీవో నెం.396 రద్దు చేయాలి

**-దస్తావేజు లేఖరుల ధర్నా**

**- సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట నిరసన**

**- ప్రభుత్వం తమకు అన్యాయం చేస్తోందంటూ ఆవేదన**



**నరసన్నపేట, జులై 20 (వార్త):** సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద ఎన్నో దశాబ్దాలుగా సేవలందిస్తున్న దస్తావేజు లేఖరులపై ప్రభుత్వం అన్యాయం చేస్తోందని ఆరోపిస్తూ నరసన్నపేటలో దస్తావేజు లేఖరులు సోమవారం నిరసన చేపట్టారు. స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట మండల అధ్యక్షుడు దిబ్బ నీలాద్రి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం.396 వల్ల దస్తావేజు లేఖరుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలకు సేవలందిస్తూ వస్తున్న తమ హక్కులు, ఉపాధికి భంగం కలిగించే విధంగా ఈ జీవో ఉందని పేర్కొన్నారు. ధర్నా అనంతరం దస్తావేజు లేఖరులు సబ్ రిజిస్ట్రార్ జీవితేశ్వరరావును కలిసి తమ వినతిపత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం వెంటనే జీవో నెం.396ను రద్దు చేసి దస్తావేజు లేఖరుల ప్రయోజనాలను పరిరక్షించాలని కోరారు. ఈ సమస్యపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని దస్తావేజు లేఖరులు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో దస్తావేజు లేఖరుల సంఘ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జి.సిగడాం నూతన ఎస్ఐగా అప్పలసూరి

**జి.సిగడాం, జులై 20 (వార్త):** జి.సిగడాం పోలీసుస్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా అప్పలసూరి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడు తూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఎస్.ఐ రామకృష్ణారావు, పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ వి.సందీప్ కుమార్ లావేరు మండలం పోలీసు స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు.



## దానయ్య కుటుంబానికి యాదవ సంఘం అండ

**- రూ.1.25 లక్షలు అందజేత**

**-న్యాయం జరిగే వరకు పోరాటం**

**-యాదవ సంఘం నాయకుల స్పష్టం**



**పలాస, జులై 20 (వార్త):** పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని సూదికొండలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన గొర్రెల కాపరి దుబ్బ దానయ్య కుటుంబానికి యాదవ సంఘం అండగా నిలిచింది. సంఘీభావానికి ప్రతీకగా యాదవ సంఘ నాయకులు దానయ్య కుటుంబానికి రూ.1.25 లక్షల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, వారి కష్టసుఖాల్లో తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా యాదవ సంఘ నాయకులు లొడగల కామేశ్వరరావు, సప్ప నవీన్, కొరికాన శంకర్, దాసరి శంకర్, దాసరి తాతారావు, అంబటి కృష్ణమూర్తిలు మాట్లాడుతూ దానయ్య కుటుంబానికి ఆయనే ప్రధాన ఆధార మని, ఆయన మృతితో భార్య, చిన్నారులు, కుటుంబ సభ్యులు తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంలో కుటుంబ పెద్దను కోల్పోయిన నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక ఆర్థిక సహాయం ప్రకటించాలని, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉపాధి కల్పించాలని, పిల్లల చదువుకు పూర్తి భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రమాదానికి కారణమైన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుని, బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరిగే వరకు యాదవ సంఘం వెన్నంటి ఉంటుందని స్పష్టం చేశారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఇలాంటి విషాద సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని, మానవత్వాన్ని చాటాలని పిలుపునిచ్చారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో సేకరించిన విరాళాలతో ఈ ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి సంఘీభావం తెలిపారు. స్థానికులు, గ్రామ పెద్దలు కూడా పాల్గొని దానయ్య కుటుంబానికి ధైర్యం చెప్పారు. దానయ్య కుటుంబానికి యాదవ సంఘం అందించిన ఈ సహాయం స్థానికంగా చర్చనీయాంశంగా మారగా, కష్టకాలంలో సమాజం అండగా నిలవడం అభినందనీయమని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ నాయకులు గురిటి, సూర్యనారాయణ, సవర రాంబాబు, పిట్ట రవి, దడియాల నరసింహులు, జిల్లా యాదవ కుల పెద్దలు ఇప్పిలి మన్మధరావు, ఇప్పిలి నర్సయ్య, మురపాల నాగరాజు, డొక్కరి బుజ్జి, కిక్కర బాలకృష్ణ, కొండె తిరుపతి, దడియాల నరసింహులు, రొణగల సత్యం, దట్టి మాధవరావు, బద్రి కామేష, కొర్రాయి విశ్వనాథం, కడమటి శంకరరావు, మట్ట రవికృష్ణ (డాక్టర్), పిట్ట రవి, డొక్కరి అప్పారావు, సప్ప నవీన్, ఇప్పిలి మన్మధరావు, సూళ్ళ చిట్టిబాబు, నక్క చంద్రకళ, కొల్లి రమేష్, ఉంగ భుజంగరావు, అవుగాన షణ్ముఖరావు, పత్తిరి తవిటయ్య, కిక్కర ఢిల్లి ,దుబ్బ అప్పన్న, అంబల లక్ష్మణరావు, అవుగాన ఈశ్వరరావు, దాసరి తాతారావు, బద్రి గోపాలరావు, కొండె నరసింహ, ఇప్పిలి జగదీశ్వరరావు, తాడిని అసిరినాయుడు, నమ్మి భానుప్రకాష్, బంగారు శివ, కాళ్ల జయదేవ్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై లారీల నిలిపివేతతో..
# ప్రమాదాల ముప్పు

**- మడపాం టోల్ ప్లాజా సమీపంలో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు**

**- చర్యలు తీసుకోవాలని ఎన్‌హెచ్‌ఏఐ, పోలీసులకు స్థానికుల విజ్ఞప్తి**



**నరసన్నపేట, జులై 20 (వార్త):** మడపాం టోల్ ప్లాజా సమీపంలోని 16వ నంబర్ జాతీయ రహదారిపై లారీలను ఇష్టారాజ్యంగా నిలిపివేయడం వల్ల వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారి పక్కనే భారీ వాహనాలు వరుసగా నిలిపివేయడంతో ఎదురుగా వస్తున్న వాహనాలు సరిగా కనిపించక ప్రమాదాలకు దారితీస్తోందని వారు చెబుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో, రద్దీ సమయాల్లో ఈ పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. జాతీయ రహదారిపై నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నిలిపివేయడంపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రమాదాలు జరగకముందే జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) అధికారులు, స్థానిక పోలీసులు స్పందించి రహదారిపై అక్రమంగా నిలిపిన లారీలను తొలగించి ట్రాఫిక్‌కు ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. రహదారి భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ టోల్ ప్లాజా పరిసర ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణ చేపట్టి ప్రమాదాలను నివారించాలని వాహనదారులు కోరుతున్నారు.


## షైనింగ్ స్టార్స్ అవార్డులో మెరిసిన..
# పలాస శ్రీచైతన్య విద్యార్థులు





**పలాస, జులై 20 (వార్త):** పలాస శ్రీ చైతన్య విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన షైనింగ్ అవార్డ్స్ లో పలాస శ్రీ చైతన్య విద్యార్థులు నలుగురు ఎంపికయ్యారు. షైనింగ్ స్టార్స్ అవార్డుకు ఇప్పిలి సాత్విక, బెండి హాసిని, కురుమోజు లాస్య ప్రియ, శ్రద్ధ పండాలకు కలెక్టర్ చేతుల మీదగా అమౌంట్ ని, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పదో తరగతి, ఇంటర్‌మీడియట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించడానికి, వారిలో పోటీతత్వాన్ని పెంపొందించడానికి ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మక పురస్కారాలే షైనింగ్ స్టార్స్ అవార్డులు. షైనింగ్ స్టార్స్ అవార్డులలో భాగంగా అర్హత సాధించిన ప్రతి విద్యార్థికి రూ. 20,000ప్రోత్సాహకంతో పాటు మెడల్, ప్రశంసా పత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఇన్చార్జి మినిస్టర్ కొండపల్లి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు గోవిందరావు, బొగ్గు లక్ష్మణరావు, శ్రీ చైతన్య రీజనల్ ఇంచార్జ్ రామనాయుడు, ప్రిన్సిపల్, డీన్స్, ఇంచార్జెస్, విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





## ఎర్రముక్కాంలో వైద్య శిబిరం



**సోంపేట, జులై 20 (వార్త):** ఎర్రముక్కాం గ్రామంలో శ్రీ నీలకంటేశ్వర స్వామి ఆలయ సేవా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కిడ్నీ వ్యాధి తో పాటు ఇతర వ్యాధులకు సంబంధించి వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. భారతీయ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్, హరి ప్రసాద్ కిడ్నీ సెంటర్ శ్రీకాకుళం వారి సౌజన్యంతో ఈ వైద్య శిబిరం నిర్వహించారు. అనేక మంది రోగులను వైద్యులు పరిశీలించి ఉచిత పరీక్షలు కూడా చేపట్టారు. అవసరమైన రోగులకు ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో సేవా కమిటీ అధ్యక్షులు సూరాడ చంద్రమోహన్, సభ్యులు బైపల్లి పాపారావు, అంబటి రాజారావు, రెక్క నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నుల వసూలు వేగవంతం చేయండి

**- డిఎల్‌పిఓ ఐవి.రమణ**




**మెళియాపుట్టి, జులై 20(వార్త):** గ్రామాలలో ఇంటి పన్ను వసూళ్లను ఆయా కార్యదర్శిలు వేగవంతం చేయాలని టెక్కలి డి ఎల్ పి ఓ ఐ వి రమణ అన్నారు. ఎంపీడీవో నరసింహ ప్రసాద్ పండా నేతృత్వంలో సోమవారం నాడు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంటి పన్నుల వసూళ్ల పై డి ఎల్ పి ఓ మండలంలోని కార్యదర్శిలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కార్యదర్శులతో మాట్లాడుతునే ఇంటి పన్నుల వసూలు వేగవంతం చేయడంతో పాటు మిగతాగ గ్రామాలలో చేయవలసిన వివిధ అంశాలకు సంబంధించి కార్యదర్శులతో మాట్లాడారు. మెళియాపుట్టి మండల పరిధిలో 2026-27 సంవత్సరానికి సంబంధించి సవర కొలిగాం పంచాయతీ కార్యదర్శి పినకాన మోహనరావు శత శాతం ఇంటి పన్నులు వసూలు చేయడంతో ఆయన్ని మండల పరిషత్ కార్యాలయంలో శాలువ కప్పి సన్మానం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో డి ఎల్ పి ఓ ఐ వి రమణతోపాటు ఎంపీడీవో నరసింహ ప్రసాద్ పండా, డిప్యూటీ ఎంపీడీవో అప్పయ్య, కార్యదర్శులు శివాజీ, ఢిల్లీ, రామకృష్ణ, వనజాక్షి, నాగమణి తదితరులు ఉన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# దానయ్యకేనా న్యాయం..? వెంకటరమణకు లేదా..?

## -యాదవ సంఘం వైఖరిపై పలువురి చర్చ

**పలాస, జులై 20 (వార్త):** పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని సూదికొండలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దుబ్బ దానయ్య కుటుంబానికి యాదవ సంఘం రూ.1.25 లక్షల ఆర్థిక సాయం అందిస్తూ, న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని ప్రకటించడం అభినందనీయమేనని పలువురు పేర్కొంటున్నారు. ఇదే సమయంలో మందస మండలం లోహరబంధ గ్రామానికి చెందిన నార్తు వెంకట రమణ కుటుంబానికి కూడా యాదవ సంఘం ఇదే స్థాయిలో అండగా నిలుస్తుందా అనే ప్రశ్న స్థానికంగా చర్చనీయాంశమైంది. దానయ్య కుటుంబాన్ని పరామర్శించిన యాదవ సంఘం నాయకులు ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక సహాయం అందించాలని, కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించాలని, పిల్లల చదువుకు పూర్తి భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాదానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. గతంలో మందస మండలం లోహరబంధ గ్రామానికి చెందిన నార్తు వెంకట రమణ కుటుంబం కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ, ఆ కుటుంబానికి ఇదే విధంగా యాదవ సంఘం అండగా నిలిచిందా అనే ప్రశ్నలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. ఒకే సామాజిక వర్గానికి చెందిన బాధిత కుటుంబాల విషయంలో ఒకే విధమైన ప్రమాణాలు పాటించాలన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా బాధితుడు ఎవరు అనే దానికంటే బాధిత కుటుంబం ఎదుర్కొంటున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సంఘాలు స్పందించాల్సిన అవసరం ఉందని, మందస మండల ప్రజలు అంటున్నారు. దానయ్య కుటుంబానికి ప్రకటించిన సంఘీభావం మాదిరిగానే నార్తు వెంకట రమణ



కుటుంబానికి కూడా న్యాయం జరిగేలా, అవసరమైన ఆర్థిక, న్యాయపరమైన సహకారం అందించాలని వారు కోరుతున్నారు. ఈ అంశంపై యాదవ సంఘం నాయకులు స్పష్టత ఇవ్వాలని, బాధిత కుటుంబాలందరికీ సమాన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## దానయ్య కుటుంబానికి ఆర్థికసాయం



**పలాస, జులై 20 వార్త):** రోడ్డు ప్రమాదంలో మరణంచిన గొర్రెల కాపరి దానయ్య కుటుంబానికి అడ్వకేట్ మను యాదవ్ సోమవారం అర్థిక సహాయం అందజేశారు. ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన గొర్రెల కాపరి దానయ్య కుటుంబానికి తన వంతు సహాయంగా అక్షరాల పదివేల రుపాయిలు(10,000) అర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్బంగా అడ్వకేట్ మను యాదవ్ మాట్లాడుతూ కటిక పెదరికంలో దురదృష్టవత్తు రొడ్డు ప్రమాదంలో దానయ్య మరణంచడం అనేది ఆ కుటుంబానికి తీరని లోటు అని, ఆ కుటుంబానికి ధైర్యం చెప్పి మనోధైర్యాన్ని కల్పించాలని, ఆ భగవంతుడుని కొరారు. ఆ కుటుంబానికి అర్థికంగా భవిష్యత్తు లో అదుకుంటానని, ఆఇద్దరు చిన్నారులకు, ఆకుటుంబానికి అన్ని విదాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ మనుయాదవ్ తో పాటు వేణుయాదవ్, సాయికుమార్, లక్ష్మణ్, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# స్విమ్మింగ్ పోటీల్లో అవినాష్‌కు 3 బంగారు పతకాలు

- విశాఖపట్నం పోటీల్లో సారవకోట విద్యార్థి ప్రతిభ
- విద్యార్థిని అభినందించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు



**సారవకోట, జులై 20(వార్త):** విశాఖపట్నంలో నిర్వహించిన స్విమ్మింగ్ పోటీల్లో సారవకోట జడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థి పొన్నాన అవినాష్ విశేష ప్రతిభ కనబరిచి మూడు బంగారు పతకాలు సాధించాడు. ఆదివారం జరిగిన 50 మీటర్లు, 100 మీటర్లు, 200 మీటర్ల స్విమ్మింగ్ విభాగాల్లో అద్భుత ప్రదర్శనతో మూడు విభాగాల్లోనూ తొలి స్థానంలో నిలిచి స్వర్ణ పతకాలను కైవసం చేసుకున్నాడు. అతని ప్రతిభ పాఠశాలకు, ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది. సారవకోట మండలం అలుదు గ్రామానికి చెందిన ఆర్మీ ఉద్యోగి రాజేష్, గృహిణి ఝాన్సీ దంపతుల కుమారుడైన అవినాష్ సాధించిన విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాము, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. క్రీడల్లో అతను మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ ఘనంగా అభినందించారు. విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఉపాధ్యాయులు సూచించారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లోనూ రాణించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ రంగంలో..

# కనీస వేతనాలు సవరించాలి




**మందస, జులై 20(వార్త):** షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ రంగంలో కనీస వేతనాలు సవరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో మందస తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి, మందస మండల కన్వీనర్ కె.కేశవరావు మాట్లాడుతూ గత 19ఏళ్ళు నుండి వేతనాలు సవరించలేదని అన్నారు.

జీడి పరిశ్రమల కార్మికులకు, రైస్ మిల్లు కార్మికులకు, హమాలీలకు, ఇతర రంగాల కార్మికులకు కనీస వేతనాల జీఓలు వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు. పీఎఫ్, ఇఎస్ఐ, గ్రాడ్యూటీ, బోనస్, వెల్ఫేర్ వంటి కనీస సంక్షేమ చట్టాలు ఉన్నప్పటికీ, జీడి, రైస్ మిల్లు కార్మికులకు అందకుండా పోయాయని అన్నారు. వెల్ఫేర్ ఫండ్ ద్వారా అందవలసిన ఆర్థిక సహాయం అందకపోవడం వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఈ సమస్యలు పరిష్కారం కోసం జరుగుతున్న పోరాటంలో కార్మికులంతా కదలి రావాలని పిలుపునిచ్చారు. జులై 30న కలక్టరేట్ వద్ద జరిగే ధర్నా జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ ప్రతినిధులు పి.దేవేంద్ర, ఆర్.ఏకాశి, కె.కృష్ణారావు, ఎన్.లచ్చయ్య, బి.మల్లేసు, పి.కుర్మారావు, డి.కాంతమ్మ, జి.బాలమ్మ, కె.శాంతమ్మ, సిహెచ్ జానకమ్మ, దమయంతి, కె.ధనము, చంద్రావతి, ధనలక్ష్మి, లచ్చుమయ్య తదితరులు పాల్గొన్నారు.



## రూ.1.80 కోట్లతో బొబ్బిలిపేట-వెదుళ్లువలస బీటీ రహదారి



**ఆముదాలవలస, జులై 20 (వార్త):** ఆముదాలవలస మండలంలోని బొబ్బిలిపేట నుంచి వెదుళ్లువలస గ్రామం వరకు రూ.1.80 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న నూతన బీటీ రహదారి పనులను ఆముదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ క్షేత్రస్థాయిలో సోమవారం పరిశీలించారు. రహదారి నిర్మాణంలో వినియోగిస్తున్న మెటీరియల్ నాణ్యత, బీటీ పొర మందం, పనుల ప్రమాణాలు, నిర్మాణ విధానాన్ని అధికారులు, కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, ప్రజాధనంతో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యాన్నీ సహించబోమని స్పష్టం చేశారు. ఈ రహదారి పూర్తయితే గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు సులభంగా తరలించే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే విద్యార్థులు, ఉద్యోగులు, అత్యవసర సేవల కోసం ప్రయాణించే ప్రజలకు కూడా ఈ రహదారి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రజలకు నాణ్యమైన మౌలిక సదుపాయాల కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, నియోజకవర్గంలోని అన్ని అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్ణీత గడువులో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే కూన రవికుమార్ తెలిపారు.

## గ్రీవెన్స్‌లో ఆమదాలవలస సమస్యలపై ఫిర్యాదు




**శ్రీకాకుళం, జులై 20 (వార్త):** జడ్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆమదాలవలస నియోజకవర్గానికి సంబంధించిన పలు ప్రజా సమస్యలపై వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త చింతాడ రవికుమార్, నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నెలకొన్న వివిధ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో సరుబుజ్జిలి జడ్పీటీసీ సభ్యులు సురవరపు నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతాడ సత్యప్రసాద్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ నూతన కార్యవర్గ పదవీ ప్రమాణ స్వీకారం




**ఇచ్ఛాపురం, జులై 20 (వార్త):** రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో, 2026-2027 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం (40వ ఇన్స్టాలేషన్) ఘనంగా జరిగింది. క్లబ్ అధ్యక్షులుగా డాక్టర్ వేదవ్యాస్, కార్యదర్శిగా. కె. నవీన్ చౌదరి బాధ్యతలు స్వీకరించారు; వీరిని డిస్ట్రిక్ట్ గవర్నర్ నామినీ . డాక్టర్ సంజయ్ ముచర్ల పదవీ బాధ్యతల్లోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన అంతర్జాతీయ రోటరీ కార్యక్రమాలైన క్లబ్ సర్వీస్, వృత్తిపరమైన సేవలు, సామాజిక సేవ, అంతర్జాతీయ సేవ మరియు యువజన సేవల గురించి ప్రసంగించారు. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం 36,632 రోటరీ క్లబ్బు, 9,454 రోటరాక్ట్ క్లబ్బు, ఇంటరాక్ట్ క్లబ్బు, 13,984 లు ఉన్నాయని; అలాగే 11,71,195 మంది రోటరీ సభ్యులు, 1,35,426 మంది రోటరాక్ట్ సభ్యులు మరియు 3,86,170 మంది ఇంటరాక్ట్ సభ్యులు ఉన్నారని ఆయన వివరించారు. అసిస్టెంట్ గవర్నర్లు. జె. రవిబాబు, . మురళీమోహన్ రావు గౌరవ అతిథులుగా హాజరయ్యారు. చార్టర్డ్ ప్రెసిడెంట్ డాక్టర్ డి. త్రినాథ్ రెడ్డి ,. డాక్టర్ సంజయ్ చేతుల మీదుగా రోటరీ సభ్యులకుబహుమతులు అందజేశారు. అలాగే సీనియర్ రోటేరియన్లు ఎన్.సి. సాహు, పి. బాలచందర్, ఎం. ధర్మరాజు, ప్రకాష్ కుమార్ సాహు, వి. లక్ష్మణ రావు, ఎస్.ఎన్. పాండా, బి.వి. ప్రసాద్, రామన్ లను ఘనంగా సన్మానించారు. రోటేరియన్లకు సురేష్ కుమార్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి రోటేరియన్లు, వారి కుటుంబ సభ్యులు అలాగే సోంపేట, శ్రీకాకుళం మరియు ఆమదాలవలస రోటరీ క్లబ్ సభ్యులు హాజరయ్యారు. .డి. కృష్ణమూర్తి రెడ్డి, శ్రీకాకుళం జిల్లా రోటరీ జోనల్ చైర్మన్ (పబ్లిక్ ఇమేజ్), హాజరయ్యారు.

## మన డబ్బులు మన లెక్కలపై డ్వాక్రా మహిళలకు అవగాహన



**మందస, జులై 20(వార్త):** మన డబ్బులు మన లెక్కలపై డ్వాక్రా మహిళలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఏపీఎం గొడబ ప్రసాదరావు అన్నారు. వజ్రపుకొత్తూరు మండలంలోని గుణుపల్లి పంచాయతీలో సెర్ప్, డిఆర్డిఏ ఏపీఎం గొడబ ప్రసాదరావు ఆధ్వర్యంలో మన డబ్బులు మన లెక్కలు పై స్వయం సహాయక సంఘ సభ్యులకు అవగాహన, ర్యాలీ కార్యక్రమం జరిగింది. సూపర్ ఈ నారీ యాప్ డౌన్లోడ్ చేసుకొని సంఘాల యొక్క పొదుపులు, అప్పులు సంఘాలోని ప్రతీ సభ్యుల ఆర్థిక లావాదేవీల వివరాలను ఈయాప్ ద్వారా తెలుసుకోవచ్చునని తెలిపారు. డ్వాక్రా గ్రూప్ లలో పారదర్శకత పెంపోదించెందుకే రాష్ట్ర ప్రభుత్వం మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమం ను ప్రవేశపెట్టిందని వివరించారు. కార్యక్రమం లో ఏపీఎం గొడబ ప్రసాదరావు, వీఓఏ రాజేశ్వరి, డ్వాక్రా లీడర్స్, మహిళలు పాల్గొన్నారు.



## సురంగి రాజా మైదానంలో వన మహోత్సవం



**ఇచ్ఛాపురం, జులై 20(వార్త):** అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక సురంగి రాజావారి మైదానం లో వనమహోత్సవం లో భాగంగా ఔషధీయ , నీడనిచ్చే మొక్కలు నాటే కార్యక్రమము చేపట్టారు . స్థానిక వ్యాపారి మైదాన పరిరక్షకులు బత్తుల వెంకట రమణ రోడ్డు మార్గం వైపు సుమారుగా 40,000 రూపాయలు వెచ్చించి సిమెంట్ స్తంభాలు, ఇనుప వైర్ తో కంచె ఇనుప గేట్ ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ అధ్యక్షులు ఉమాశంకర్, కార్యదర్శి లాభాల వెంకట రావు, కోశాధికారి డిల్లేశ్వర రావు, డైరెక్టర్ బత్తుల వెంకట రమణ, సత్యమయ్య,లోహిదాస్, యోగి, వెంకట రమణ, పూర్వపు అధ్యక్షులు లోపింటి నరసింహ మూర్తి, ఇచ్ఛాపురం మున్సిపల్ సిబ్బంది వాకర్సు తదితరులు పాల్గొన్నారు.




## చలో పార్లమెంట్ విజయవంతం చేయండి

**పలాస, జులై 20 (వార్త):** పలాసాలో విద్యార్థి సంఘాల ఏఐఎస్ఎ, ఆర్ వైఎ యువజన సంఘాలు నిరసన కార్యక్రమం చేపట్టి, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఐఎన్ టిఏ ను రద్దు చేయాలని, ఢిల్లీలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న సోనమ్ వాంగ్‌చుక్ దీక్షను పోలీసులు భగ్నం చేయడాన్ని ఖండిస్తూ, ఏఐఎస్ఎ సంఘాల నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఏఐఎస్ఎ ఆల్ ఇండియా అధ్యక్షురాలు కామ్రేడ్ నేహా, కామ్రేడ్ మనీష్, కామ్రేడ్ అమీన్ కొనసాగిస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు మద్దతుగా 'పార్లమెంట్ మార్చ్' పిలుపులో భాగంగా సోమవారం పలాస కాశీబుగ్గలో బస్టాండ్ లో రాజ్యాంగ నిర్మాత డా అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేసారు. నీట్ పరిక్షాలు సరిగా నిర్వహించలేని కేంద్ర విద్యాశాఖ మంత్రి అదర్మేంద్ర ప్రదాన్ రాజీనామ చేయాలని విద్యార్ధి యువజన సంఘాల నాయకులు మద్దిల వినోద్, కుత్తుం అజాద్, మద్దిల కైలాస్, గేదెల జగదీష్ మద్దిల నారాయణ గేదెల దీపు పోతనపల్లి షన్ముఖరావు, నాయకులు డిమాండ్ చేసారు. 20 మంది విద్యార్దుల ప్రాణాలు తీసిన విద్యాశాఖ మంత్రి వ్యతిరేకంగా కేంద్రంలో జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న నిరహార ధీక్షకు సంపూర్ణంగా మద్దతు, సంఘీభావం తెలిపిన సిపిఐయంయల్ లిబరేషన్ రాష్ట్ర నాయకులు తామాడ సన్యాసిరావు, మద్దిల రామారావు లతో జిల్లా నాయకులు కుత్తుం దుష్యంత్, పోతనపల్లి అప్పారావు, కుత్తుం లోకనాదం, పిన్నింటి నాగేశ్వరావు, వంకల అప్పయ్య, కోనారి వల్లభరావు, దాసరి అదయ్య, బొడ్డు రామారావు, మద్దిల జగదీష్ తదితరులు

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# ఆరవ్ కేసు రాజకీయ కక్ష సాధింపే

**- సీదిరికి సంఘీభావం తెలిపిన జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు**

**- మాజీ మంత్రి అప్పలరాజును పరామర్శించిన ధర్మాన సోదరులు**



పలాస, జులై 20 (వార్త): సీదిరి అరవ్ కేసులో అధికార పార్టీ ఒత్తిళ్లు మేరకే రాజకీయ కక్ష సాధింపుగా భావిస్తున్నామని మాజీ మంత్రులు ధర్మాన సోదరులు ఆరోపించారు. సోమవారం సాయంత్రం మాజీమంత్రి సీదిరి స్వగృహం లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు పోలీసు యంత్రాంగంపై ఒత్తిడి తెచ్చి తప్పుడు కేసులు పెట్టడం సహజంగా చేస్తున్నారని, కేసులు పెట్టి భయపెట్టడం వాస్తవాలను బయటకు రాకుండా అడ్డుపడే కార్యక్రమం దుర్మార్గమైన కార్యక్రమం అధికార పార్టీ నాయకులు చేపడుతున్నారని ఆరోపించారు. చట్టబద్ధంగా పోలీసు యంత్రాంగం పనిచేయకుండా రాజ్యాంగ విరుద్ధంగా పోలీస్ యంత్రాంగాన్ని ప్రోత్సహిస్తున్నారని, నేడు రాష్ట్రంలో అధికార పార్టీ ప్రభుత్వం రాష్ట్రంలో బలహీనపడుతున్నట్ల భావించవచ్చని తెలిపారు. ప్రభుత్వానికి ప్రజల మద్దతు లేదని సంకేతమని, నేడు పలాసలో మత్స్యకార వర్గానికి చెందిన డాక్టర్ సీదిరి రాజకీయాలకు వచ్చే అనాతికాలంలోనే ఉన్నతమైన బాధ్యతను నిర్వహించి, నేడు ప్రభుత్వ విధానాలను ఎత్తిచూపుతూ అవినీతిని అడ్డుకుంటున్నారని, కూటమి ప్రభుత్వానికి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారని భావనతో డాక్టర్ సీదిరి కుమారుడిని సీదిరి అరవ్ వర్మను యాక్సిడెంట్ చేశారని భావించి, ఆ ప్రమాదాన్ని మర్డర్ గా మలిచి దానికోసం కొంతమంది పోలీస్ అధికారులను వీఆర్ లో పెట్టించి, ఆ సందర్భంలో కొత్త పోలీస్ అధికారులను రప్పించి ఆరవ కేసును మూడు ఎఫ్ఐఆర్లు వేయించి ఈ కుట్రలో అప్పలరాజు కూడా ఉన్నారని కోణంలో ముద్దాయిని చేసి ఏమి సాదిస్తారని ప్రశ్నిస్తున్నామని అన్నారు. జిల్లాలో అనేకమైన సంఘటనలను పోలీస్ యంత్రాంగం ఇష్టారాజ్యంగా మార్చారని ఆరోపించారు. నిబంధనల మేరకు పోలీసు అధికారులు పనిచేస్తే అధికార పార్టీ నాయకులకు మింగుడు పడడం లేదని తీవ్రంగా దుయ్యబట్టారు. ఏ అధికారైన ఉన్న పాలసీలను అమలు చేసేందుకు వెనకంజ వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విచారణ చేసిన అధికారులను మార్పించి ఒక ఎఫ్ఐఆర్ లో ఉన్న అంశాలను మరో ఎఫ్ఐఆర్లో మార్పించి రాజకీయ ఒత్తిళ్లకు పోలీస్ అధికారులు వత్తాసు పలుకుతున్నారని మండి పడ్డారు. అరవ్ కేసులో న్యాయస్థానంలో న్యాయం జరుగుతాదని మేము భావిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లాలో పలు నియోజకవర్గాల నాయకులు కార్యకర్తల పాల్గొని సంఘీభావం తెలిపారు.

## స్వర్ణభారతికి అభినందనల వెల్లువ



**ఇచ్ఛాపురం, జులై 20 (వార్త):** గత ఏడాది పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ప్రోత్సాహ పరిచేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన సైనింగ్ స్టార్ అవార్డుల్లో ఇచ్ఛాపురం స్వర్ణ భారతి కి చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపిక కావడం గమనార్హం. వెచ్చ వెంకట్ జీవన్ పిల్లి లయ సైనింగ్ స్టార్ అవార్డు కు ఎంపిక కావడం తో స్థానిక ప్రైవేట్ పాఠశాల యూనియన్ సభ్యులు కోట రామారావు, గిన్ని వెంకట రమణ లు స్వర్ణ భారతి చైర్మన్ చాట్ల తులసి దాస్ రెడ్డి కి అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ప్రకాష్, జానీ శివ తదితరులు పాల్గొన్నారు.

## పురుషోత్త పురంలో రోడ్డు పనులు మొదలు పెట్టండి



**ఇచ్ఛాపురం, జులై 20 (వార్త):** పురుషోత్తపురం 1 వ వార్డు కాలనీ లో 3లక్షలు రూపాయలు తో 15 వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు అయ్యావని ఇంతవరకు రోడ్డు పనులు నిర్మాణం చేపట్టలేదని మాజీ కౌన్సిలర్ సుగ్గు ప్రేమ్ కుమార్ అన్నా రు. ఈ మేరకు కమిషనర్ రమేష్ కి వినతిపత్రం అందజేశారు.

## నేడు మందసలో ఉచిత కంటి వైద్య శిబిరం

**మందస, జులై 20(వార్త):** మందస పట్టణంలో ఈ నెల 21న ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ, శ్రీకాకుళం వారి సౌజన్యంతో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మందస ఆధ్వర్యంలో ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు మందస ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో జరుగుతుందన్నారు. కంటిపై వచ్చే కండ, మెల్ల కన్ను సరిచేయు శస్త్ర చికిత్సలు, 14సంవత్సరాల లోపు పిల్లలకు కాటరాక్ట్(శుక్లం), షుగర్ వ్యాధిగ్రస్తులకు వచ్చే కంటి నరం వ్యాధులకు శస్త్ర చికిత్సలు, కంటి గుడ్డుకి సంబంధించిన కొన్ని శస్త్ర చికిత్సలు, నల్లగుడ్డు మార్పిడి (శస్త్ర చికిత్సలు)తో పాటు ఈ శిబిరంలో అన్ని కంటి వ్యాధులకు ఉచితంగా కంటి పరీక్షలు జరుపబడుతుందన్నారు. శుక్లము ఆపరేషన్ కు ఎంపిక అయిన నిరుపేదలకు డాక్టర్ సలహా మేరకు కాటరాక్ట్ శస్త్ర చికిత్స(లెన్సు) అమర్చి ఉచితంగా ఆపరేషన్ చేయబడుతుందని, కంటి మీద కండ, మెల్లకన్ను సరిచేయుట, కంటి శుక్లాలు ఉన్న పెద్దలకు, పిల్లలకు ఎన్.టి.ఆర్. వైద్యసేవ పథకం ద్వారా ఉచితంగా ఆపరేషన్ చేయబడుతుందన్నారు. కంటి శిబిరానికి వచ్చువారు తప్పని సరిగా వారి ఆరోగ్యశ్రీ కార్డు, ఆధార్ కార్డు ఇతర గుర్తింపు కార్డు, మీ ఫోన్ నెంబరు, రెండు జతల బట్టలు, కంచం గ్లాసు తప్పనిసరిగా తీసుకురావాలన్నారు.

## రాష్ట్ర ప్రతిభా అవార్డుకి ఎంపికైన జీరు మహేష్ రెడ్డి

**ఇచ్ఛాపురం, జులై 20 (వార్త):** నరేంద్రపురం గ్రామానికి చెందిన ప్రముఖ ఆదిత్య విద్య సంస్థల మేనేజ్మెంట్ లో ఒకరైన జీరు శేఖర్ రెడ్డి కుమారుడు వీర మహేష్ రెడ్డి 2025 -26 విద్యా సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో 600/ 594 మార్కులు సాధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ప్రతిభ అవార్డు (సైనింగ్ స్టార్ ) ఎంపిక కాబడి విద్యాశాఖ సంబంధిత రాష్ట్ర అధికారుల చేతుల మీదగా జీరు మహేస్ రెడ్డి అందుకున్నారు. నరేంద్రపురం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ జీరు మోహన్ రావు , నాగేష్ రెడ్డి, షణ్ముఖ రెడ్డి నాయకులు, ప్రముఖులు మహేష్ రెడ్డికి అభినందన తెలియజేశారు.



## సంపూర్ణ అవగాహనతోనే సాధికారిత




**మందస, జులై 20(వార్త):** మహిళా సంఘాలకు సరైన పుస్తక నిర్వహణతో పాటు అన్ని రకాల ప్రభుత్వ స్కీమ్ లు, పథకాలపై సంపూర్ణ అవగాహనతోనే మహిళా సాధికారిత సాధ్యపడుతుందని వెలుగు గ్రామీణాభివృద్ధి సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమం షెడ్యూల్ ప్రకారం సూపర్ నారీ యాప్ డౌన్ లోడ్ చేసుకోవడం కోసం అవగాహన కల్పిస్తూ, మండల పరిధిలో గల కొండలోగాం, రాంపురం, బిడిమి, పెద్దకోస్టా, సిరిపురం, ఉమాగిరి, సొండిపూడి, దున్నూరు తదితర గ్రామాల్లో గల మహిళా సంఘాలతో ర్యాలీలు నిర్వహిస్తూ, మహిళలకు అన్ని రకాల స్కీమ్ లు పథకాలపై సంపూర్ణ అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. ప్రస్తుతం డౌన్ లోడ్ చేసుకుంటున్న సూపర్ నారీ యాప్ ద్వారా ప్రతీ సంఘంలో కూడా సభ్యురాలు వారీ లెక్కలు క్షుణ్ణంగా తెలుస్తాయని మహిళలకు తెలిపారు. అందరు సభ్యులకు పూర్తి స్థాయిలో అవగాహన ఉంటేనే, ఆర్థికాబివృద్ధి సాధ్యపడుతూ, ప్రతీ మహిళా ఒక ఎంటర్ ప్రైనర్ గా తయారు కావడానికి దోహదపడుతుందని వివరించారు.

కార్యక్రమంలో గ్రామ సంఘం నాయకులు, ఈనారీ సీఆర్పిలు, స్థానిక వి.ఓ.ఏ.లు, వెలుగు క్లస్టర్ కోఆర్డినేటర్లు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## ముద్రగడ పద్మనాభం సేవలు చిరస్మరణీయం

**మందస, జులై 20(వార్త):** కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం చిరస్మరణీయుడని పలువురు వక్తలు అన్నారు. మందస మండలంలోని హరిపురంలో పెద్దవీధిలో ముద్రగడ పద్మనాభం సంతాప సభ జరిగింది. మావుడెల్లి శ్రీరాములు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశలో నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో తెలగ, బలిజ, ఒంటరి, మున్నూరుకాపుల కోసం, ఈ కులాలలో అణగారిన కుటుంబాలకు రిజర్వేషన్ కల్పించాలని కాపునాడు ఉద్యమం ప్రారంభించిన మహనీయుడు పద్మనాభం అన్నారు. కాపు జాతి కోసం ఎన్నో పోరాటాలు చేశారని కొనియాడారు. పద్మనాభం ఆత్మకు శాంతి చేకూరాలన్నారు. ముందుగా కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. మందస మండల తెలగ కుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలా సోంపేట తెలగ సంఘం అధ్యక్షుడు ఇందుగ లక్ష్మీనారాయణ, డాక్టర్ మట్ట ఖగేశ్వరరావు, బైరిశెట్టి గున్నయ్య, ఆనల అప్పన్న, పసుపురెడ్డి రాము, పసుపురెడ్డి ప్రదీప్, తాటిపాకల శ్రీనివాస్, ఆనంద్, మావుడెల్లి రాజేష్, మావూడెల్లి జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్ఛాపురంలో గంజాయి అమ్మకాలను నిషేధించాలి



**ఇచ్ఛాపురం, జులై 20 (వార్త):** ఇచ్ఛాపురం నియోజకవర్గంలో హైవే మార్గంలో పలు దాబాలలో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయని తద్వారా యువత గంజాయికి అలవాటుపడుతున్నారనీ మరీ ముఖ్యంగా ఇచ్ఛాపురం మున్సిపాలిటీ లో విద్యార్థులకు కూడా గంజాయి అందుబాటులోకి వస్తుందని గంజాయి సరఫరా నివారణకు చర్యలు తీసుకొవాలని వైస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయ కర్త సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టరట్ గ్రీవెన్స్ సెల్ లో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమద్ ఖాన్ కి వినతిపత్రం అందజేశారు. కొఠారి గ్రామానికి చెందిన వ్యక్తి డయాలసిస్ స్టేజ్ లో ఉన్నారని ప్రభుత్వ పెన్షన్ రాక ఇబ్బందులు పడుతున్నారనే విషయం తెలుసుకుని అతనికి పెన్షన్ మంజూరు చేయగలరని కోరారు. మున్సిపాలిటీ వాంబే కాలనీలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన రోడ్డు పై చేస్తున్న ఇళ్ళు నిర్మాణం వలన ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులు పరిష్కారం చేయాలనీ కోరారు నియోజకవర్గంలోని హోటల్స్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లలో ఉపయోగిస్తున్న ఆహార పదార్దాలు ఆహారం నాణ్యత మరియు పరిసరాల పరిశుభ్రత పై పర్యవేక్షణ కొరవడిందని ప్రజల ఆరోగ్యం నిమిత్తం నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని కోరారు. నియోజకవర్గం ప్రతీ పాఠశాల సమీపంలో అమ్మకాలు జరుగుతున్న "పానీపూరి " అమ్మకాలు విద్యార్థుల ఆరోగ్యం పై ప్రభావం చూపుతుందని , అమ్మకాలపై చర్యలు తీసుకొనగలరని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ రాష్ట్ర బీసీ విభాగం కార్యదర్శి నర్తు నరేంద్ర యాదవ్, శ్రీకాకుళం జిల్లా వైస్సార్సీపీ శ్రీశయన సంఘ అధ్యక్షులు తడక జోగారావు, ఇచ్ఛాపురం నియోజకవర్గం పోలింగ్ బూత్ కమిటీలు అధ్యక్షులు సాలిన గాంధీ, లక్కీ రోడ్ లైన్స్ భాస్కర్,జిల్లా గ్రీవియన్స్ సెల్ప్రతినిధి రౌతు శంకరరావు పాల్గొన్నారు.



# విద్యతో పాటు క్రీడలతో విద్యార్థుల సమగ్ర వికాసం

**-ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**

**- పీఎం శ్రీ ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రారంభమైన పోటీలు**



**నరసన్నపేట, జులై 20 (వార్త):** విద్యార్థుల సమగ్ర వికాసానికి చదువుతో పాటు క్రీడలు కూడా అత్యంత అవసరమని నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పేర్కొన్నారు. నరసన్నపేట పట్టణంలోని పీఎం శ్రీ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి అమరావతి ఛాంపియన్‌షిప్ కప్--2026 క్రీడా పోటీలను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి బగ్గు అర్చనతో కలిసి ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు శారీరక,



మానసిక ఆరోగ్యానికి దోహదపడతాయని అన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు ఉన్నత విద్యతో పాటు ప్రభుత్వ ఉద్యోగాలు, క్రీడా కోటా ద్వారా మెరుగైన అవకాశాలు కూడా లభిస్తాయని తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు నియోజకవర్గ స్థాయిలో ఇటువంటి క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని అన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి బగ్గు అర్చన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు అమరావతి ఛాంపియన్‌షిప్ వంటి పోటీలు మంచి వేదికగా నిలుస్తాయని చెప్పారు. ఇలాంటి పోటీల ద్వారా రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులు తయారవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ప్రజాప్రతినిధులు క్రీడాకారులను పరిచయం చేసుకుని వారికి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణన్నాయుడు, రాష్ట్ర పొందర కూరాకుల కార్పొరేషన్ చైర్మన్ దామోదర నర్సింహులు, మండల పార్టీ అధ్యక్షుడు అడపా చంద్రశేఖర్, వంశధార డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ శిమ్మ చంద్రశేఖర్, క్లస్టర్ ఇన్‌చార్జి గొద్దు చిట్టిబాబు, రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ జామి వెంకట్రావు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కింజరాపు రామారావు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి బలగ భారతి, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రతినిధి పాగోటి అప్పలనాయుడు, మాజీ ఉపసర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు, పీఏసీఎస్ డైరెక్టర్ సరిపల్లి మధు, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షుడు బోయిన సతీష్, జిల్లా తెలుగు యువత కార్యదర్శి బెవర శివకుమార్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు రావాడ గణపతిరావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, కూటమి నాయకులు, విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546